## నష్టోమోహా స్మృతిర్లబ్ధ - 2

**1. స్వమానము –** నేను బ్రహ్మాబాబా సమానంగా రాజఋషిని, మహా తపస్వి ఆత్మను.

– బ్రహ్మాబాబా తమ జీవితంలో తపస్సుకు సర్వోన్నత స్థానమును ఇచ్చారు. తపస్సు కోసం పిల్లలకు కూడా పదే-పదే ప్రేరణను ఇస్తూ ఉండేవారు. తపస్సు ద్వారానే వారు సర్వ సమస్యలను సమాధానపరిచారు. అచలంగా-స్థిరంగా ఉంటూ తమ సంపన్నతను, సంపూర్ణతను పొందారు. అదే విధంగా మనం కూడా బాబా సమానంగా రాజఋషిగా, మహాతపస్విగా తయారవ్వాలి మరియు మన సంపూర్ణ అవస్థను పొందాలి.

**2. యోగాభ్యాసం –**

1. శంకరుడు హిమాలయ పర్వతాలపై గాఢ తపస్సులో నిమగ్నమై ఉన్నట్లు చూపిస్తారు... దేహ ప్రపంచానికి అతీతంగా, అన్ని కోరికలకు అతీతంగా, వారు తపనతో నిమగ్నమై ఉంటారు... మన తపస్వి స్వరూపానికి స్మృతిచిహ్నమే శంకరుడు... కావున మనం కూడా గాఢ సాధనలో నిమగ్నమై ఉందాము...
2. శంకరుడిని అశరీరిగా చూపిస్తారు... విషయ వికారాలపై విజయుడిగా చూపిస్తారు... ఏకాంతవాసిగా చూపిస్తారు... మనం కూడా ఏకాంతవాసిగా, అశరీరిగా అయ్యే సాధనను చెయ్యాలి... అలాగే అందరినీ ఆత్మిక దృష్టితో చూడాలి...
3. ఎప్పుడెప్పుడు మాయావి లేదా కామదేవుడు శంకరుని సాధనను భంగపరిచే ప్రయత్నం చేస్తే అప్పుడప్పుడు శంకరుడు తన మూడవ నేత్రాన్ని తెరచి వారిని భస్మం చేసినట్లు చూపిస్తారు... మనం కూడా మన జ్వాలాముఖి యోగంతో వ్యర్థ సంకల్పాలను మరియు వ్యర్థ సంస్కారాలను అగ్నిలో ఆహుతి చేద్దాము...

**3. ధారణ - ఇచ్ఛా మాత్రమ్ అవిద్య**

– ఎవరికైతే భగవంతుడే స్వయంగా గౌరవాన్ని ఇస్తున్నారో వారు ఒకవేళ ఇతరుల నుండి గౌరవాన్ని కోరుకుంటే ఇది సూర్యుని ప్రకాశం ఉన్నప్పుడు వెలుతురు కోసం దీపం వెలిగించినట్లు అవుతుంది.

– కొంచెం ఆలోచించండి, భగవంతుని పొందిన తర్వాత పొందడానికి ఇంకా ఏమైనా మిగిలి ఉందా? వారిని పొందిన తర్వాత కూడా పేరు ప్రఖ్యాతలు, గౌరవాన్ని కోరుకుంటుంటే, నమ్మండి, ఇప్పటివరకు మీరు భగవంతుడిని పొందలేదనే అర్థం.

**4. చింతన -**

– పేరు ప్రఖ్యాతలు, గౌరవం కావాలన్న కోరిక ఎందుకు ఉత్పన్నమవుతుంది?

– కోరికలు లేక కామనల వలన మనకు కలిగే నష్టాలు ఏమిటి?

– ఇచ్ఛా మాత్రమ్ అవిద్యగా అవ్వడం ఎలా?

**5. తపస్వీల కొరకు –** ప్రియమైన తపస్వీకులారా! సాధనకు బీజం – అనంతమైన వైరాగ్య వృత్తి. వైరాగ్యం ఎంత తీవ్రంగా ఉంటుందో అంతగా సాధనలో తీవ్రత వస్తుంది. కోరికలు/కామనలు మనల్ని ప్రపంచంతో బంధించివేస్తాయి. దీనివలన మన బుద్ధి కూడా ఈ ప్రపంచంలోనే తిరుగుతూ ఉంటుంది. మనసు, మన్మనాభవ అవ్వడానికి బదులుగా ధన్మనాభవ, జన్మనాభవలో రమిస్తూ ఉంటుంది. కోతివలె మనసు ఇక్కడినుండి అక్కడకు దూకుతూ ఉంటుంది. చెయ్యాల్సినది మాత్రం చెయ్యకుండా చెయ్యకూడనివి మాత్రం చేస్తూ ఉంటుంది. కావున, ఓ మహా తపస్వీకులారా, ఇప్పుడు అనంతమైన వైరాగ్య వృత్తిని ధారణ చేసుకోండి, అప్పుడు పరంధామ ద్వారాలు త్వరగా తెరుచుకుని సర్వాత్మలు తిరిగి తమ ఇంటిలో విశ్రాంతిని పొందగలవు.